# పాప గ్రహాలు పరిహారాలు

## దత్తదాసు

సహకారం: పామర్తి హేమసుందర్

భవిష్య పబ్లికేషన్స్

# పాపగ్రహాలు-పరిహారాలు

రచన :

## దత్తదాసు

(సహకారం :  పామర్తి హేమసుందర్)

భవిష్య పబ్లికేషన్స్

డి 52, మధురానగర్,

హనుమాన్ ఆలయం దగ్గర,

ఎస్.ఆర్. నగర్,

హైదరాబాద్ - 500 038

ఫోన్: 99494 43648, 98480 29017

Mail: ombhavishya@gmail.com

# పాపగ్రహాలు - పరిహారాలు

రచన: దత్తదాసు

మొదటి ముద్రణ : మార్చి-2015

© : భవిష్య పబ్లికేషన్స్

ధర: 60-00

ముఖపత్రం : సుధాకర్
డీటీపీ : రాజు

ప్రచురణ కర్త : పామర్తి కల్యాణి

ముద్రణ: స్ఫూర్తి ప్రింటర్స్, లకిడికాపూల్, హైదరాబాద్

# మా మాట

నేటి కాలంలో జ్యోతిషం కీలక పాత్ర పోషిస్తోంది. గ్రహ బాధల నుంచి విముక్తి పొందటానికి ఎంతో మంది జ్యోతిష్కులను ఆశ్రయిస్తున్నారు... వారు చెప్పే పరిహారాలను పాటిస్తున్నారు. వీటికోసం వేలకు వేలు ఖర్చు చేయడానికి కూడా వెనుకాడటం లేదు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గ్రహ బాధలు తొలగటానికి ఏం చేస్తే బాగుంటుందో ఆలోచించి జ్యోతిష వేత్త శ్రీ దత్తదాసుని ఆశ్రయించాము. ఆయన ఇంతకుముందు 'దైవమ్' పత్రికలో రాశి ఫలాలు రాశారు. వివిధ పత్రికల్లో అనేక వ్యాసాలూ రాశారు. మేము అడగ్గానే మాకోసం ఈ 'పాపగ్రహాలు - పరిహారాలు' పుస్తకాన్ని రాసి మాకు అందించారు. కానీ పుస్తకాన్ని అచ్చులో చూడకుండానే వారు కన్నుమూశారు. 80 ఏళ్ల పైబడిన వయసులో కూడా ఆయన యువకుడిలా చకచకా రచనలు చేసేవారు. ఆయన రాసిన మరికొన్ని పుస్తకాలను కూడా మీకు అందించే ప్రయత్నం చేయగలం. అందరికీ అర్థమయ్యేలా సులభశైలిలో ఈ పుస్తకాన్ని మీకు అందించడానికి మా వంతు ప్రయత్నం చేశాం. ఇందులో ఏమైనా లోటుపాట్లు ఉంటే మా దృష్టికి తీసుకురాగలరు. మలి ముద్రణలో సరిచేసుకోగలం.

**- భవిష్య పబ్లికేషన్స్**

| క్రమ సంఖ్య | విషయం | పేజీ నెం |
|---|---|---|
| 1. | విశ్వం - గ్రహాలు | 1 |
| 2. | గ్రహాలు - ఫలితాలు | 6 |
| 3. | పాప గ్రహాలు- కారణాలు-పరిస్థితులు | 19 |
| 4. | గ్రహాలు - పాప స్థితి పరిస్థితులు- పరిహారాలు | 22 |
| 5. | దీర్ఘకాల వ్యాధులు - కారణాలు | 32 |
| 6. | ఏలినాటి శని | 34 |
| 7. | కుజ దోషం | 36 |
| 8. | అను'గ్రహ' అర్చనానుబంధం | 45 |
| 9. | రాశులు - వ్యాధులు- నివారణ | 46 |
| 10. | నక్షత్రాలు- పారాయణం చేయాల్సిన మంత్రాలు | 50 |
| 11. | దశలు- అంతర్దశలు- పరిహారాలు | 54 |
| 12. | వాణిజ్యాభివృద్ధి - సూచనలు | 58 |
| 13. | దశలు-అంతర్దశలు-పరిహారాలు | 62 |
| 14. | నవగ్రహ దోషాలకు ఆలయ దర్శనాలు | 66 |
| 15. | నవగ్రహ దోషాలకు రామాయణ పరిహారాలు | 68 |
| 16. | రత్న ధారణతో పరిహారాలు | 71 |
| 17. | రాశులు - రత్నాలు | 72 |
| 18. | ఏ రత్నాన్ని ఏ వేలికి ధరించాలి | 73 |
| 19. | వ్యాధి నిరోధక రత్నాలు | 75 |
| 20. | రత్నాలు - కలయికల వల్ల శుభాలు | 76 |

| క్రమ సంఖ్య | విషయం | పేజీ నెం |
|---|---|---|
| 21. | సర్వతోముఖాభివృద్ధికి కొన్ని మంత్రాలు-యంత్రాలు | 77 |
| 22. | పండంటి జీవితానికి 12 సూత్రాలు | 79 |
| 23. | మీ నక్షత్రం - మీ అదృష్టం | 81 |
| 24. | అనుబంధం | 89 |
| 25. | సినిమా రంగంలో ఎదగడమెలా? | 94 |
| 26. | అదృష్టవాస్తు | 95 |
| 27. | వాస్తు దోషాల నివారణ | 98 |
| 28. | హోమాలు | 100 |
| 29. | గోవుల ద్వారా గ్రహశాంతి | 101 |
| 30. | ధ్యానంతో గ్రహపీడల నుంచి విముక్తి | 103 |
| 31. | మీకు తెలుసా? | 105 |

# పాపగ్రహాలు-పరిహారాలు

## విశ్వం - గ్రహాలు

**వి**శ్వం ఎప్పుడు పుట్టిందో నక్షత్రాలు, గ్రహాలూ అప్పుడే పుట్టాయి. తొలి గ్రహం సూర్యుడు. భూమి సూర్యుడి చుట్టూ, చంద్రుడు భూమి చుట్టూ, ఇతర గ్రహాలు కూడా సూర్యుడి చుట్టూ తమ తమ కక్ష్యలో తిరుగుతుంటాయి. ఈ గ్రహాలను తమ కక్ష్యలో తిరక్కుండా తమ సొంతం చేసుకోవాలనే మనిషి తపన ఈనాటిది కాదు. ఏనాడో భూమిని ఆక్రమించుకుని తన సొంతం చేసుకోవాలని మొట్టమొదట ప్రయత్నం చేసిన వాడు హిరణ్యాక్షుడు. కానీ సృష్టికి అతిక్రమణ కాకూడదని స్వస్థలానికి చేర్చిన వాడు వరాహమూర్తి. ఆనాటి నుంచి గ్రహాల అక్రమాలకు పరిహారం ప్రారంభమైంది. ఈ పరిహారాలు గ్రహాల సంచారాన్ని బట్టి ఉంటాయని జ్యోతిష శాస్త్రం తెలుపుతోంది.

ఈ జ్యోతిష శాస్త్రం వేదాంగాలలో ఒకటి. గ్రహాలన్నీ ఆయా స్థితులవల్ల శుభాశుభాలు కలిగిస్తాయని, అశుభాలవల్ల సమస్యలు వస్తాయని, ఆ సమస్యలకు పరిష్కారాలు ఉన్నాయని వేదపరంగా, తాంత్రికపరంగా రుగ్, యజుర్వేదాలలో పరిహారాలను సూచించారు. దేవతలే తమకు కష్టాలు వచ్చినప్పుడు బ్రహ్మ, విష్ణు, పరమేశ్వరులను ప్రసన్నం చేసుకోవటానికి తపం, మంత్రం, సంస్తుతులు ఏర్పాటుచేశారు. రామాయణ కాలంలో దశరథ మహారాజు సంతానం లేక దోషనివారణ కోసం పుత్రకామేష్టి యాగం చేశాడు. ప్రతివారూ పరిహారం కోసం ఆ యుగంలో యజ్ఞం చేసేవారు. కృతయుగంలో పరిహారానికి తపస్సు చేయమన్నారు. త్రేతాయుగంలో యజ్ఞం, ద్వాపరంలో దానం ఏర్పాటుచేశారు. కానీ కలియుగంలో అంత శక్తిసామర్థ్యాలు లేనందువల్ల సులభ ఉపాయాలుగా శ్లోకాలు, మంత్రాలు, స్తోత్రాలు ఏర్పాటుచేశారు. మన పురాణాలలో రాక్షసుల బారినుంచి తప్పించుకోటానికి రుషులు సత్రయాగాలు ఎన్నో చేశారు. విశ్వామిత్ర యాగానికి ఆటంకం రాగా రామలక్ష్మణులు రక్షించారు. రామరావణ సంగ్రామంలో యుద్ధం సంశయం కాగా అగస్త్య ముని శ్రీరాముడికి ఆదిత్య హృదయం ఉపదేశించాడు. ఇలా గ్రహాల దోష నివారణకు వివిధ పరిహారాలు ఉన్నాయి.

నలచక్రవర్తి శని దోష నివారణకు తిరునాళ్లార్‌లోని శనిని పూజించాడట. ముఖ్యంగా నేటి కాలంలో శనిదోషం ఎక్కువగా పీడిస్తోందనే భయం పట్టుకుంది.

దానికి కారణం కలియుగ ప్రభావమే. ఈ యుగ లక్షణం వల్ల మనిషి పాప కర్మలు ఎక్కువ చేస్తుంటాడు. మరి కర్మకారకుడైన శని ఆ పాపాలను అనుభవింపచేయాలి కదా! అందుకే ఈ యుగంలో శని ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. ఈ ప్రభావం నుంచి బయటపడటానికి నేటి కాలంలో శనికి పరిహార పూజలు ఎక్కవగా చేస్తున్నారు. అందువల్ల శనికి పురాతనంగా ఉన్న ఆలయాలే కాకుండా ప్రత్యేక ఆలయాలు కట్టి పూజించి శని దోష నివారణ చేసుకుంటున్నారు. తమిళనాడులో చిదంబరం సమీపంలో మధ్యలో సూర్యాలయం, చుట్టూ ఆయా దిక్కులలో అన్ని గ్రహాలకూ ఆలయాలు ఉన్నాయి. తిరునాళ్లార్ శనికీ, తిరునాగేశం రాహువుకూ, వైదీశ్వరన్ కోయిల్ కుజునికీ... ఇలా అన్ని గ్రహాలకూ అక్కడ ఆలయాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో శని దోష నివారణకు మందపల్లి ప్రసిద్ధమైంది. ఇటీవల ప్రకాశం జిల్లా నర్సింగోల్‌లో కూడా శనీశ్వరాలయం నిర్మించారు. ఈ శనితోపాటు కొత్తగా అందరికీ రాహుకేతువులకు సంబంధించిన కాలసర్ప దోష భయం పట్టుకుంది. ఈ భయం గతంలో తమిళనాట ఎక్కువగా ఉండేది. ఇప్పుడు దేశమంతా వ్యాపించింది. పూర్వం రామేశ్వరంలో ఈ దోషానికి నాగప్రతిష్ఠ చేసేవారు. ఇటీవల అందరూ కాళహస్తిలో రాహుకాల దోష నివారణ పూజ చేయించుకుంటున్నారు. శని తర్వాత ఎక్కువ దోషం కలిగించేవాడు కుజుడు. ఈ గ్రహం వివాహం పైనా, దాంపత్య జీవితంపైనా ప్రభావం చూపుతుందంటారు. కుజునికి అధిష్ఠానం దేవత అయిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పూజలు చేయిస్తున్నారు. ఇలా ప్రతి గ్రహ దోషానికీ సంప్రదాయబద్ధంగా జపం, హోమం, తర్పణం, భోజనం పరిహారాలుగా పేర్కొన్నారు. అసలే బాధల్లో ఉన్నవారు వేల ఖర్చుతో కూడిన ఈ పరిహారాలు చేయలేరని రావణ ప్రోక్తమైన లాల్‌కితాబ్‌లో సులభమైనవి, తక్కువ ఖర్చుతో కూడిన పరిహాలను ఇచ్చారు. ఈ గ్రంథంలో సంప్రదాయ పరిహారాలతోపాటు సులభంగా ఆచరించే లాల్‌కితాబ్ పరిహారాలు కూడా మీ కోసం ఇచ్చాను. వీటిని సులభంగా గ్రహించండి... ఆచరించండి,,, గ్రహ బాధల నుంచి విముక్తులు కండి.

### *గ్రహ చక్రవర్తి రవి*

మన జగతికి ప్రత్యక్ష దైవం త్రిమూర్తి స్వరూపుడైన రవి. విశ్వానికి కాంతినీ, ఉష్ణాన్నీ, జీవ శక్తినీ, ఆకర్షణ శక్తినీ, ఆహారాన్నీ ప్రసాదించే అభయ మూర్తి. సూర్యదర్శనం లేకపోతే బాక్టీరియా జీవులు పెరిగిపోతాయి కదా! సృష్టికే ఆటంకం కలుగుతుంది కదా! మానవుని మరణానంతరం జీవకణాలు నీటిలో కలిసిపోతాయి. సూర్య కిరణాలతో ఆ జీవ కణాలు మేఘాలలోకి చేరుకుంటాయి. వర్షం ద్వారా అవి మళ్లీ భూమికి చేరతాయి. భూమి నుంచి పంటలకు చేరతాయి. ఆహారం ద్వారా

మానవులకు శుక్ల శోణితాలుగా స్త్రీ, పురుషులలో చేరి సృష్టి కార్యానికి మూలమవుతాయి. దీనికంతా అధిపతి ఆదిత్యుడే కదా. గ్రహాలకు అధిపతి సూర్యుడు. సూర్యుని చుట్టూ భూమి, అంగారకుడు, బుధుడు, గురువు, శుక్రుడు, శని తిరుగుతుంటాయి. దీన్ని బట్టే నక్షత్ర శాస్త్రం, జ్యోతిష శాస్త్రం ఏర్పడ్డాయి.

మన భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతోంది. దీనివల్ల రేయింబవళ్లు, సంవత్సరాలు ఏర్పడ్డాయి. సూర్యుని చుట్టూ భూమితోపాటు ఇతర గ్రహాలు కూడా తమ తమ కక్ష్యలలో తిరుగుతుంటాయి. పరస్పర ఆకర్షణతో పరిభ్రమిస్తుంటాయి. ఈ పరస్పర ఆకర్షణ ప్రభావమే భూమ్మీద ఉన్న జీవులపై ఉంటుంది. ఆ ప్రభావాన్ని బట్టే జ్యోతిష శాస్త్రం ఏర్పడింది.

సూర్యుని చుట్టూ భూమి పరిభ్రమించటానికి 365 రోజుల 6 గంటలు పడుతుంది. దీన్ని ఒక సంవత్సరంగా పరిగణించారు. అదనపు ఆరు గంటలు నాలుగు సంవత్సరాలకోసారి అదనపు రోజుగా వస్తుంది. దీన్ని ఇంగ్లీషులో లిపు సంవత్సరం అంటారు. అలాగే మన జ్యోతిష శాస్త్రంలో నాలుగేళ్లకోసారి అధికమాసం వస్తుంది. ఇక భూమికి ఉన్న చలనాల్లో ఒకటి కక్ష్య వంగి తిరగటం. ఇరవైమూడున్నర డిగ్రీలు అక్షం వంగి తిరుగుతుంది. ఉత్తరాయణంలో ఉత్తరం వైపు, దక్షిణాయణంలో దక్షిణం వైపు వంగి తిరగటం వల్ల ఉత్తరాయణం, దక్షిణాయణం ఏర్పాడ్డాయి. దీనివల్ల రాత్రి, పగలులో తేడాలు, రుతువులు ఏర్పడుతున్నాయి. సూర్యుని చుట్టూ ఉన్న వృత్తానికి దూరంగా అనేక నక్షత్రాల మండలాలు ఉన్నాయి. ఈ మండలాలను 27గా గుర్తించారు. అశ్వని నుంచి రేవతి వరకూ 27 నక్షత్రాలుగా వీటిని పేర్కొన్నారు. అసలు సంవత్సరం అనే దాన్ని ఎప్పటి నుంచి పరిగణిస్తున్నారో చూద్దాం. భూమిపై రాత్రింపగళ్లు సమానంగా ఏడాదిలో రెండు రోజులు మాత్రమే ఉంటాయి. అవి మార్చి 22, సెప్టెంబరు 20 తేదీలు. వీటిని విషువత్తులు అంటారు. ఇలా మార్చి 22వ తేదీన రాత్రి, పగలు సమానంగా ఉన్న రోజున భూమి సుర్యుని కక్ష్యలో చలనం ఎక్కడ ప్రారంభిస్తుందో దాన్ని మేష రాశిగా పరిగణించారు. అప్పుడు భూమి అశ్వని నక్షత్ర మండలం నుంచి చలనం ప్రారంభిస్తుంది. దీన్నే 0 డిగ్రీగా పేర్కొన్నారు. 12 రాశులు, 360 డిగ్రీలుగా పేర్కొన్నారు. అంటే ఒక్కొక్క రాశికి 30 డిగ్రీలు. ఇక 27 నక్షత్రాలను 12 రాశులకు పంచగా నక్షత్రాన్ని నాలుగు పాదాలుగా చేస్తే మొత్తం 108 పాదాలు అవుతాయి. అంటే రాశికి 9 నక్షత్ర పాదాలు కావాలి. ఈ రాశులలో భూమి చలించేటప్పుడు ఏ గ్రహానికి సమీపంగా ఉంటుందో దాని ప్రభావం భూమిపై పడుతుంది కనుక ఆ రాశులకు అధిపతులుగా మేష, వృశ్చికాలకు కుజుడిని, వృషభ తులలకు శుక్రుడిని, మిధున, కన్యలకు బుధుడిని, కర్కాటకానికి చంద్రుడు, సింహానికి

సూర్యుడు, ధనస్సు- మీనాలకు గురువు, మకర- కుంభాలకు శనిని అధిపతులగా ఏర్పరిచారు. ఇక మన భూమిపైనా, జీవులపైనా అధిక ప్రభావం చూపించేవాడు చంద్రుడు. మనకి తిథులు, నక్షత్రాలు, నెలలు, పూర్ణిమ, అమావాస్యలు చంద్రుని గమనాన్ని బట్టి కలుగుతుంటాయి. స్వయం ప్రకాశం కాని చంద్రుడు సూర్యుని నుంచి కాంతిని తీసుకుంటాడు. ఆ చలనంలో భూమి చంద్రుడికీ, సూర్యుడికీ మధ్య ఉండటంవల్ల అమావాస్య ఏర్పడుతుంది. ఆ రోజు చంద్రుడు కనిపించకపోవటానికీ, మరునాటి నుంచి చంద్ర కాంతి పెరిగి పూర్ణిమ రోజు పరిపూర్ణంగా ఉండటానికీ, ఆ తర్వాత తరగటానికీ చంద్రుడు భూమి చుట్టూ తిరగటమే కారణం. ఇలా చంద్రుడు తిరిగే 30 రోజులు నెలగా ఏర్పడుతున్నాయి. పూర్ణిమ రోజున చంద్రుడు ఏ నక్షత్ర మండలానికి దగ్గరగా ఉంటే ఆ నక్షత్రం పేరుతో నెల ఏర్పడుతుంది. ఉదాహరణకు కార్తిక పూర్ణిమ రోజున చంద్రుడు కృత్తిక నక్షత్రానికి దగ్గరగా ఉంటాడు కాబట్టి కార్తికం అయింది. చంద్ర కాంతి సప్తమి నుంచి మళ్లీ సప్తమి వరకూ ఉంటుంది కాబట్టి ఆ రోజుల్లో చంద్ర బలం ఎక్కువగా ఉంటుంది.

**ఇక 27 నక్షత్రాలకూ గ్రహాధిపత్యం ఉంది. అవేంటో చూద్దాం...**

**నక్షత్రాలు - అధిపతులు**

| | |
|---|---|
| అశ్వని, మఖ, మూల | కేతువు |
| భరణి, పుబ్బ, పూర్వాషాడ | శుక్రుడు |
| కృత్తిక, ఉత్తరాషాడ | రవి |
| రోహిణి, హస్త, శ్రవణం | చంద్రుడు |
| మృగశిర, చిత్త, ధనిష్ట | కుజుడు |
| ఆరుద్ర, స్వాతి, శతభిష | రాహువు |
| పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర | గురువు |
| పుష్యమి, అనూరాధ, ఉత్తరా భాద్ర | శని |
| ఆశ్లేష, జ్యేష్ట, రేవతి | బుధుడు |

ఈ ప్రకారం ఒక్కో గ్రహానికి మూడు నక్షత్రాల ఆధిపత్యం ఉంది. ప్రతి గ్రహానికీ ఇతర గ్రహాలతో మిత్రత్వం, శత్రుత్వం, సమత్వం ఉన్నాయి. ఛాయా గ్రహాలైన రాహుకేతువులూ శని, కుజుడిలాగా ప్రభావం చూపిస్తాయి. శని లాగా రాహువు, కుజుడి లాగా కేతువు ప్రభావం చూపుతాయి. అలాగే ప్రతి గ్రహానికీ

స్వక్షేత్రం, ఉచ్ఛ, నీచ ఉన్నాయి. ఈ గ్రహాలకు శుభ, అశుభాలు వాటి సహజత్వంగాక అవి ఉండే రాశుల్ని బట్టి, కలిసి ఉండే గ్రహాలను బట్టి, చూసే గ్రహాలను బట్టి ఉంటాయి. ప్రతి లగ్నానికీ సామాన్యంగా 1,2,3.6,7,8,12 రాశులలో ఉన్న గ్రహాలు అంత శుభులు కావు. కానీ పాప గ్రహాలు (రవి, కుజ, శని, పాప బుధుడు, క్షీణ చంద్రుడు, రాహు, కేతువులు) 3,6,11 స్థానాలలో మేలు చేస్తాయి. మిగిలిన శుభ గ్రహాలు 1,5,9 కోణాలలోనూ, పాపగ్రహాలు 4, 7,10 కేంద్రాలలోనూ మేలు చేస్తాయి.

ప్రతి జాతకునికీ పుట్టినప్పుడు వేసే జన్మకుండలిని అనుసరించి ఫలితాలు నిర్ణయిస్తారు. అతనికి జరిగే దశలు, గోచారం బట్టి ఫలితాలు ఉంటాయి. శుభాశుభ గ్రహాలుగా నిర్ణయించి పాప గ్రహాలకు పరిహారాలు పేర్కొన్నారు.

**రాశులు - శుభ, అశుభ గ్రహాలు**

| | |
|---|---|
| మేషం: | రవి, గురులు శుభులు, శని, బుధ, శుక్రులు పాపులు |
| వృషభం: | రవి, శనిలు శుభులు, చంద్ర, గురు, శుక్రులు పాపులు |
| మిధునం: | శుక్రుడు శుభుడు, కుజ, రవి, గురులు పాపులు |
| కర్కాటకం: | కుజ, గురులు శుభులు, బుధ, శుక్ర, శని పాపులు |
| సింహం: | కుజుడు శుభుడు, బుధ, శుక్ర, శని పాపులు |
| కన్య: | శుక్రుడు యోగకారకుడు, చంద్ర, కుజ, గురులు పాపులు |
| తుల: | శని, బుధులు శుభులు, రవి, కుజ, గురులు పాపులు |
| వృశ్చికం: | గరువు శుభుడు, శుక్ర, బుధ, శని పాపులు |
| ధనస్సు: | రవి, కుజలు శుభులు, బుధ, శుక్రులు పాపులు |
| మకరం: | శుక్ర, బుధులు శుభులు, చంద్ర, కుజ, గురు పాపులు |
| కుంభం: | శుక్రుడు శుభుడు, కుజ, గురు, చంద్ర పాపులు |
| మీనం: | చంద్ర, కుజలు శుభులు, బుధ, శని పాపులు |

ఒక గ్రహం ఇంకో గ్రహానికి 2,3,4,10,12 స్థానాలలో మిత్రుడు. మూల త్రికోణ గ్రహాలకు 12, 9,8,5,4 రాశ్యాధిపతులు కూడా మిత్రులు. పాప గ్రహాలు 3,8,6,11లలో ఉన్ననూ శుభ ఫలితాలిస్తాయి. శుభ గ్రహాలు తమ స్వస్థానం కాని 6,8,12లలో పాపులవుతాయి. ప్రతి గ్రహానికీ 2,7 స్థానాలు మారక స్థానాలు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Papa+Grahalu+Pariharalu](http://kinige.com/book/Papa+Grahalu+Pariharalu)**

* * *